**ESPERANZA-2K25(Interaction Day Celebrations of I & II B.Tech) 30th August, 2025**

సాక్షి

# విద్యార్థినులు స్నేహభావంతో మెలగాలి

**మేడ్చల్‌రూరల్:** ప్రతి విద్యార్థిని తమ సీనియర్, జూనియర్ విద్యార్థినులతో స్నేహ భావంతో మెలగాలని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌ఈసీడబ్ల్యూ కళాశాలలో శనివారం 'ఇంటరాక్షన్ డే'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సీనియర్ విద్యార్థినులు జూనియర్ విద్యార్థులతో కలిసిమెలిసి ఉండాలన్నారు. సీనియర్, జూనియర్ల మధ్య అనుబంధం భవిష్యత్ వికాసానికి ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణతో ముందుకు సాగితే భవిష్యత్తులో లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చన్నారు. విద్యార్థినులు ఫ్యాషన్ షో, డ్యాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.



**మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మాధవీలత**

31/08/2025 | Medchal | Page : 11
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ

# విద్యార్థినులు స్నేహభావంతో మెలగాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మాధవిలత

**మేడ్చల్, ఆగస్టు 30:** ప్రతి విద్యార్థిని తమ సీనియర్, జూనియర్ విద్యార్థినులతో స్నేహభావంతో మెలగాలని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్ ఈసీడబ్ల్యూ కళాశాలలో శనివారం ఇంటరాక్షన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో ముందుకు సాగితే భవిష్యత్‌లో లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఫ్యాషన్ షో, డ్యాన్స్, సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

31/08/2025 | Hyderabad District | Page : 3
Source : https://epaper.ntnews.com/

# విద్యార్థినులు స్నేహభావంతో మెలగాలి




**జయభేరి, మేడ్చల్ :**

ప్రతి విద్యార్థిని తమ సీనియర్,జూనియర్ విద్యార్థినులతో స్నేహ భావంతో మెలగాలని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్ఈసీడబ్ల్యూ కళాశాలలో శనివారం ఇంటరాక్షన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థినులు జూనియర్ విద్యార్థులతో కలిసిమెలిసి ఉండాలన్నారు. సీనియర్,జూనియర్ల మధ్య అనుబంధం భవిష్యత్ వికాసానికి ఎంతో అవసరం అన్నారు. విద్యార్థినులు ఎమ్మార్సీఈడబ్ల్యూ కళాశాలలో ఒక కుటుంబంలా భావించి కుటుంబ సభ్యురాలిగా మెలగాలన్నారు. క్రమశిక్షణతో ముందుకు సాగితే భవిష్యత్‌లో లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఫ్యాషన్ షో, డ్యాన్స్, సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

